క్లుప్తంగా

మల్లారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



మల్లారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఏబీవీపీ నేతన మన్నెం మల్లారెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఏబీవీపీ పూర్వ విద్యార్థి నేత, ప్రస్తుత బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మన్నెం మల్లారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ నాయకులు అభి, భరత్, నవీన్, అజయ్, గౌతమ్, మధు మోహన్‌రాజు, రామరాజు, అమర్, లింగరాజు, శ్రీకాంత్, నాగేందర్, రాజు, శివ, మహేష్, శ్రీమన్, సాయి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేవరకొండ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమావత్ రవి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలోని చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, ఎన్ఎస్ఎస్ పీఓలు మకట్‌లాల్, ఆరీఫా, కళాశాల అధ్యాపకులు శారదాదేవి, బాల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ సదస్సును విజయవంతం చేయాలి

పెద్దవూర : హాలియాలో ఆదివారం నిర్వహించనున్న ఎంఎస్‌పీ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జునమాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంగ లాలయ్య, జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు, చెరుకుపల్లి మధు, విజయేందర్, శ్రీనివాస్, పరమేష్, శివ, వెంకన్న, వినోద్, నరేష్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలి



మాట్లాడుతున్న హనుమంతరావు

మాడుగులపల్లి : గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొనుగోటి హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అందుబాటులో ఉంటూ పేదలకు వైద్య సేవలందిస్తున్న తమకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని, పారా మెడికల్ శిక్షణనిచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డీఎస్ఎన్ చారి, మండల కార్యదర్శి పగిడిమర్రి నాగేందర్, శ్రీనివాస్, హుస్సేన్, నర్సింహారెడ్డి, గంట రవి పాల్గొన్నారు.

సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన



సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్

నిడమనూరు : అసెంబ్లీ ఎన్నికల సెక్టార్ ఆఫీసర్లకు మండల కేంద్రంలో శనివారం రిటర్నింగ్ ఆఫీసర్ జే శ్రీనివాస్ అవగాహన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాలను 32 సెక్టర్లుగా విభజించి, ప్రతి సెక్టార్(రూట్)కు ఒకరిని అధికారిగా నియమించారు. వారికి కేటాయించిన సెక్టార్ (రూట్)లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ అధికారులను, సిబ్బందిని తరలించడం, సమన్వయం చేయడం వీరి బాధ్యత. పోలింగ్ సందర్భంగా అవసరమైన సహాయ సహకారాలు వీరు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య, సెక్టార్ ఆఫీసర్లు ఉన్నారు.

పకడ్బందీగా పోలీసుల నిఘా

- వాహనాల తనిఖీలకు ప్రత్యేక బృందాలు
- ఎన్నికల నిబంధనలు పాటించాలంటున్న అధికారులు
- ఇప్పటి వరకు రూ.2.06కోట్ల పైచిలుకు నగదు సీజ్



దేవరకొండ పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్)

దేవరకొండ : కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఎన్నికల బరిలో ఉండనున్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఎలాంటి నగదు, మద్యం పంపిణీ చేయకుండా దేవరకొండ సబ్ డివిజన్ పోలీసులు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. కాగా ఎన్నికలు సమీపిస్తుండడంతో అన్ని పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారాలు చేసేందుకు సన్నద్ధమయ్యారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని డిండి, మాల్ పట్టణాల వద్ద రెండు అంతర్ జిల్లా చెక్‌పోస్టులతో పాటు ఏడు మండలాల పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సరిహద్దు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత నడుమ నిఘా పెంచినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు.

ముమ్మరంగా తనిఖీ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెక్‌పోస్టులతో పాటు నగదు తరలిస్తున్నట్లుగా అనుమానం ఉన్న వాహనాలను తనిఖీ చేసేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున 7ఫ్లయింగ్ స్క్వాడ్, 7ఎంసీసీ, 7స్టాటిక్ నిఘా బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రూ.50వేలకు పైగా నగదు వెంట ఉండి ఎలాంటి ఆధారాలు లేని పక్షంలో సీజ్ చేస్తున్నారు. వాటికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు చూపిస్తే ఎన్నికల అధికారులు నిర్ధారణ అనంతరం నగదును తిరిగి ఇస్తారు. ఎన్నికలు ముగిసే వరకు 24గంటల పాటు తనిఖీ బృందాలు విస్తృతంగా పర్యటించనున్నాయి.

భారీగా నగదు స్వాధీనం

ఎన్నికల నేపథ్యంలో అధికారులు చేపట్టిన విస్తృత వాహన తనిఖీల్లో పలు చోట్ల డబ్బు పట్టుబడడంతో అధికారులు విచారణ నిర్వహించి నగదు సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపుగా నియోజకవర్గ పరిధిలోని ఆయా చెక్‌పోస్టల వద్ద రూ...కోట్ల పైచిలుకు నగదును సీజ్ చేసినట్లు దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తెలిపారు.ఇటీవల కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఇటీవల రూ.1.50కోట్ల నగదును పోలీసులు పట్టుకున్నారు.

నిబంధనలు పాటించాలి



ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశాం. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీసీ, స్టాటిక్ నిఘా బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తున్నాం. ఎన్నికలకు విఘాతం కలిగించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటాం.

-గిరిబాబు, డీఎస్పీ, దేవరకొండ

మళ్లీ బీఆర్‌ఎస్‌నే గెలిపించాలి



మిర్యాలగూడ : జప్తివీరప్పగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు



భల్లునాయక్‌తండాలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జరగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని మిర్యాలగూడ బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రజలను కోరారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం, భల్లునాయక్‌తండా, సీత్యాతండా, అన్నారం, జటావత్‌తండా, ధీరావత్‌తండా, కొత్త సామ్యతండా, సామ్యతండా, తుంగపాడు, లావుడితండా, గోగువారిగూడెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా రూ.704కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళహన్మంతరెడ్డి, నాయకులు చిట్టిబాబునాయక్, ఏడుకొండలు, సైదులుయాదవ్, తిరుపతమ్మ, హర్యానాయక్, ఆదిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

'మా నాన్నకు ఓటు వేయండి'

అసెంబ్లీ ఎన్నికల్లో నాన్నకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ ప్రజలను కోరారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని భల్లునాయక్‌తండా, సీత్యాతండా, ధీరావత్‌తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల పూజలు

దామరచర్ల మండలంలోని బాలాజీనగర్‌లో శ్రీమేరమ్మతల్లి, శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ దేవాలయాల్లో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డిలతోపాటు బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలందరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో అయ్యప్ప దీక్ష స్వాములకు ఎంపీటీసీ సోము సైదిరెడ్డితోపాటు నల్లమోతు సిద్ధార్థ అన్నదానం చేశారు.

సమస్యలు పట్టించుకునే వారు బీఆర్‌ఎస్‌లో లేరు

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



త్రిపురారం : దుగ్గెపల్లి సర్పంచ్ స్వప్నను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి

త్రిపురారం : ప్రజలు సమస్యలు పట్టించుకునే నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో లేరని, తొమ్మిదేళ్లగా రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏంటి అని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన సూదిని వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో దుగ్గెపల్లి సర్పంచ్ చిలుక స్వప్న జాన్‌రెడ్డి, ముగ్గురు వార్డు సభ్యులతో పాటుగా 40 కుటుంబాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జీ అన్నారం సర్పంచ్ చిలుక సుభాష్ రెడ్డి, కోటేష్ యాదవ్, ఎంపీటీసీ అంబటి రాము, సంతోష్‌రెడ్డి, రవి కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

హాలియా : అనుముల మండలంలోని అన్నారం గ్రామ సర్పంచ్ కట్టా సత్యనారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సింగారం మారయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల కార్యకర్తలు శనివారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ వెంకటేశం, సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చల్లారెడ్డితో పాటు మరికొంత మంది ఉన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే దేవరకొండ అభివృద్ధి



చింతపల్లి : బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న టీడీపీ నాయకులు

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చింతల శ్రీలతవాసుతో పాటు 15వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పలువురు బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు ఎండీ యూనుస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, వడ్త్య దేవేందర్, మాధవరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, గాజుల మురళి, ఖైసర్, సిరాజ్, అయ్యూబ్, అజీజ్, ఆసిఫ్, ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చింతపల్లి : టీడీపీ మండల అధ్యక్షుడు యాచారపు రవీందర్‌గౌడ్ శనివారం దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ దొంతం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, శత్రునాయక్, వెంకట్‌రెడ్డి, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్

హాలియా : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎన్నికల ఇన్‌చార్జ్, ట్రైకార చైర్మన్ ఇస్లా ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను గడపగడపకూ వివరించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా వడ్డే సతీష్‌రెడ్డిని నియమించి సన్మానించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నాయకులు లాయర్ శేఖర్, బందిలి పెద్ద సైదులు, ఆంజనేయులు, చాపల వెంకన్న పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో ప్రతి ఓటరును కలవాలి

త్రిపురారం : గ్రామ స్థాయిలో ప్రతీ ఓటరును కలుసుకొని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని నాగార్జున సాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ బూత్ లెవల్ కార్యకర్తలకు ఎన్నికల ఇన్‌చార్జ్‌లు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లతో కలిసి ప్రచారంలో పాటించాల్సి పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ.. పల్లెల్లో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రా రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్, త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం : బీఆర్‌ఎస్ బూత్ లెవల్ కార్యకర్తలతో మాట్లాడుతున్న నోముల భగత్



హాలియా : పట్టణ అధ్యక్షుడిని సన్మానిస్తున్న అభ్యర్థి భగత్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశం

నిడమనూరు : మండలంలోని శాఖాపురంలో మండల స్థాయి పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌ల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ ఇన్‌చార్జులందరూ తమ తమ బూత్‌లకు సంబంధించి ఓటర్లను చైతన్యం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ గెలుపునకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ్‌లు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్‌చ ఏర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, రాష్ట్ర నాయకులు అంజయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, ఎంపీపీ జయమ్మ, మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, జానయ్య, బాలయ్య, పాపయ్య, సత్యపాల్ పాల్గొన్నారు.

ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్త ఒక కేసీఆర్ కావాలి



మాట్లాడుతున్న గుత్తా అమిత్‌రెడ్డి

దేవరకొండ : ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్త ఒక కేసీఆర్ కావాలని దేవరకొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్, దేవరకొండ ఎన్నికల ఇన్‌చార్జ్ గుత్తా అమిత్‌రెడ్డిలు అన్నారు. శనివారం దేవరకొండలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయాలని చూస్తుందని ఆరోపించారు. ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీపీలు, జెడ్పీటీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహారెడ్డి



మిర్యాలగూడ : దామరచర్ల కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందుల నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నరసింహారెడ్డికి నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన పీసీసీ కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పగిడి రామలింగయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎంపీఎల్ స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొంటుండగా టోర్నీ విజేతకు మొదటి బహుమతిగా బూడిద మల్లేశ్‌యాదవ్ రూ.30వేలను, రెండో బహుమతిగా ఇప్పలపల్లి జితేందర్ రూ.18వేలను, మూడో బహుమతిగా సన్నప్రోలు మహేశ్ రూ.10వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ లాలునాయక్, రాజు, మంగ్యనాయక్, వెంకటయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు ఓట్లడిగే అర్హత లేదు



పెద్దవూర : తమ్మడపల్లిలో వృద్ధులను ఓటు అడుగుతున్న బీజేపీ అభ్యర్థి నివేదితారెడ్డి

పెద్దవూర: నియోజకవర్గ అభివృద్ధి నిరోధకులైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొత్తలూరు, తమ్మడపల్లి, శిర్సనగండ్ల, పెద్దగూడెం, చిన్నగూడెం, బసిరెడ్డిపల్లి, వెల్మగూడెం గ్రామాల్లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఎన్నో మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అనంతరం నివేదితారెడి మాట్లాడుతూ ఆడబిడ్డగా ఆదరించి బీజేపీ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించండని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కంకణాల నివేదితారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రంజిత్‌యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహా, వెంకట్‌రెడ్డి, గోవింద్, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థుల మేధస్సుకు సైన్స్ ఫెయిర్ పదును



హాలియా : టైం స్కూల్‌లో ఎస్‌ఎల్‌సీ ప్రదర్శనను తిలకిస్తున్న ఎస్‌ఐ శోభన్‌బాబు

హాలియా : విద్యార్థుల మేధస్సుకు సైన్స్‌ఫెయిర్ మరింత పదును పెడుతుందని స్థానిక ఎస్‌ఐ శోభన్‌బాబు అన్నారు. పట్టణంలోని టైం పాఠశాల్లో శనివారం విద్యార్థులు నిర్వహించిన ఎస్‌ఎల్‌సీ (స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి ప్రపంచంలో సైన్స్ అవసరం ప్రతీ వ్యక్తికి ఉందని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధిని ఎలా సాధించాలి అనే అంశాలపై సైన్స్ ప్రాజెక్టులు చేసినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను వివిధ వస్తువుల రూపంలో ప్రదర్శనలో నిలిపారు. ఈ ప్రదర్శనలను తిలకించేందుకు పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ కత్తి కోటిరెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ కవి సమ్మేళనానికి సుధీర్‌బాబు 'కవిత' ఎంపిక



గుర్రంపోడు: కరీంనగర్‌లో ఈ నెల 5న (ఆదివారం) భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ కవి సమ్మేళనానికి గుర్రంపోడు మండలం పోచంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు మద్దోజు వెంకటసుధీర్‌బాబు రాసిన 'శవ పేటికలో నుంచి చూస్తున్న..' కవిత ఎంపికైనట్లు ఆ సంస్థ అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కవితా పఠనం చేసిన అనంతరం సుధీర్ బాబును నిర్వాహకులు ప్రశంసాపత్రం, షీల్డ్, శాలువాతో సత్కరించనున్నారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబును పాఠశాల హెచ్‌ఎం గణేష్, గ్రామ సర్పంచ్ గుత్తా తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

లింగారెడ్డికి ఎంపీ కోమటిరెడ్డి నివాళి



అంతిమ యాత్రలో పాడె మోస్తున్న ఎంపీ వెంకట్‌రెడ్డి

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాడుగులపల్లి మాజీ సర్పంచ్ కట్టా లింగారెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మర్రిగూడెంలో లింగారెడ్డి పార్థివదేహం వద్ద నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నరసింహ, ఆరూరి నరేష్, వెంకన్న, యాదగిరి, సిద్ధార్థరెడ్డి, పింగల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజు ఎనిమిది నామినేషన్లు దాఖలు

- మిర్యాలగూడలో రెండు, దేవరకొండలో నాలుగు, నాగార్జున సాగర్‌లో రెండు

మిర్యాలగూడ : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా రెండో రోజు మరో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నామినేషన్ వేసిన అభ్యర్థులు మల్లిడి వెంకట్రాంరెడ్డి, ధనావత్ ఉషానాయక్‌లు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా శనివారం రెండో సెట్‌ను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి చెన్నాయ్య తెలిపారు.

దేవరకొండలో..

దేవరకొండ : దేవరకొండ అసెంబ్లీ స్థానికి శనివారం రెండో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శ్రీరాములకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. దేవరకొండ దేవరకొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి బీఆర్‌ఎస్ పార్టి నుంచి రెండు సెట్లు నామినేషన్ సమర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ తరుపున ఆయన ప్రతిపాదకులు కిన్నెర హరికృష్ణ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థి రమావత్ గోపాలకృష్ణ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ శ్రీరాములు తెలిపారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో ఆర్‌ఓ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాగర్‌లో..

నిడమనూరు : నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్‌లకు రెండో రోజు మరో రెండు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి(ఆర్‌ఓ), అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ శనివారం తెలిపారు. అనుములకు చెందిన స్వతంత్ర అభ్యర్థిని తక్కెళ్లపల్లి కోటేశ్వరి, త్రిపురారం మండలం రాగడప ఆవాస గ్రామం లాచ్యాతండాకు చెందిన స్వతంత్ర అభ్యర్థి పానుగోతు లాల్‌సింగ్‌లు శనివారం తలా ఒకసెట్ నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు నామినేషన్ వేసిన గాదె సైదిరెడ్డి శనివారం రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందించినట్లు చెప్పారు. రెండు రోజుల్లో ముగ్గురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిడమనూరు : స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న కోటేశ్వరి



దేవరకొండ : కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ తరపున నామినేషన్ వేస్తున్న నాయకులు